# అప్స చైల్డ్ ఫ్యామిలీ వార్డ్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సమావేశం పాల్గొన్న వివిధ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ సంఘాల నాయకులు





**తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్(శుభోదయం న్యూస్):**

అడ్డగుట్ట డివిజన్ శాంతినగర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాలులో అప్స చైల్డ్ ఫ్యామిలీ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వివిధ పార్టీ ముఖ్య నాయకులు, వివిధ కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతినగర్ బస్తీలోని సమస్యలు, చిన్నపిల్లల దగ్గర నుండి మొదలుకొని మహిళలు వృద్ధులు వారి యొక్క సమస్యలు తమ దృష్టికి తీసుకొచ్చారు అన్నారు. వీటిలో ముఖ్యంగా చిన్నపిల్లల ద్వారా తెలుసుకున్న సమస్య మొదటిది వారికి రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ కావాలి అని అడిగారు. అలాగే మహిళలు దోమల బెడద గురించి, డ్రైనేజీ, రోడ్డు, స్ట్రీట్ లైట్లు గురించి సమస్యలు తెలిపారు. ఈ యొక్క సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథులు అంబేద్కర్ యువజన సేవా సంఘం అధ్యక్షులు గోల్కొండ వెంకటేష్, ట్రెజరర్ శ్యామ్ సుందర్, టిపిసిసి స్టేట్ సెక్రటరీ అమర్నాథ్ గౌడ్, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు గీత దయాకర్, ఎర్ర నాగరాజు, బిఆర్ఎస్ సోషల్ వర్కర్ మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొమ్మాటి శివకుమార్, నాగమణి, అప్సర సంఘం కోఆర్డినే టర్ మంజుల, మల్లికా, ఇందిరా, అంగన్వాడి టీచర్ విజయ కుమారి మరియు బస్తి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఉపాధి హామీకి గండి మోదీ ప్రభుత్వంపై ఐఎన్టీయూసీ పోరుబాట

**ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి,**
**ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ జనక్ ప్రసాద్**
**జనవరి 3న హైదరాబాద్‌లో ఐఎన్టీయూసీ మహాధర్నా కి పిలుపు.**



**రామగుండం మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):**

గ్రామీణ పేదల జీవనాధార మైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను బలహీన పరచే దిశగా కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్టియుసి) మరియు అగ్రికల్చర్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ తీవ్రంగా ఖండించాయి.ఈ రోజు ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు డా జి సంజీవ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షులు డా. జి. సంజీవ రెడ్డి మరియు ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ శ్రీ జనక్ ప్రసాద్ మాట్లాడుతూ బడ్జెట్ పరిమితులు, ఖర్చులపై కఠినమైన సీలింగ్‌లు, విధాన మార్పుల ద్వారా హక్కుల ఆధారితమైన, డిమాండ్‌పై అమలవాల్సిన మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం ను సరఫరా పరిమితి– నిధుల కొరతతో నడిచే పథకంగా మార్చే ప్రయత్నాలు జరుగు తున్నాయని . కనీసం 100 రోజుల ఉపాధి హామీ ఇచ్చే ఈ చట్టం ప్రపంచంలోనే అతిపెద్ద హక్కుల ఆధారిత ఉపాధి కార్యక్రమంగా అంతర్జాతీయ గుర్తింపు పొందిందని గుర్తు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణ వాయువు లాంటిదని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ మార్కెట్ల లో కొనుగోలు శక్తి పెరగడం, వ్యవసాయ ఆఫ్ సీజన్‌లో ఆదాయ స్థిరత్వం కోసం, పేదరికం–నిరుద్యోగాన్ని ఎదుర్కొనే శక్తివంతమైన సాధనంగా ఈ పథకం నిలిచిందన్నారు. పరిశోధనల ప్రకారం గ్రామీణ ఉపాధి పెరిగి, కూలీ వేతనాలు మెరుగు పడ్డాయని, ఆహార భద్రత పెరిగిందని, ముఖ్యంగా మహిళలు, ఎస్సీలు ఎస్టీలకు కొనుగోలు శక్తి పెరిగిందని తెలిపారు. నిధుల కోతలు, ఖర్చుల సీలింగ్‌ల వల్ల పనిదినాలు తగ్గిపోవడం, వేతనాల చెల్లింపుల్లో ఆలస్యం జరగడం, కార్మికులు తమ చట్టబద్ధ హక్కును వినియోగించుకోలేక పోవడం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలు గ్రామీణ జీవన భద్రతపై నేరుగా దాడి చేసి, చిన్న సన్నకారు రైతులు, కౌలు రైతులు, భూమిలేని కూలీల కష్టాలను, నిరుద్యోగాన్ని, అప్పులను మరింత పెంచుతున్నాయని విమర్శించారు.వేతనాలకే పరిమితం కాకుండా ద్వారా గ్రామీణ భారత్ ముఖచిత్రం మారిందని డా. సంజీవ రెడ్డి తెలిపారు. నీటి సంరక్షణ నిర్మాణాలు, చెక్‌డ్యామ్‌లు, చెరువులు, వాటర్‌షెడ్ పనులు, సాగునీటి కాలువలు, ఫామ్‌పాండ్లు, పొలాల బండ్‌లు, గ్రామీణ రహ దారులు, పాఠశాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పారిశుధ్య మౌలిక సదు పాయాలు వంటి దీర్ఘ కాలిక ఆస్తులు సృష్టించ బడ్డాయని వివరించారు. భూ గర్భ జలాల పునఃపూరణ, వ్యవసాయ ఉత్పాదకత పెంపు, పర్యా వరణ స్థైర్యం పెరగడంలో ఇవి కీలక పాత్ర పోషించాయని అన్నారు. కాబట్టి ఎంజైరేగా ను బలహీన పరచడం కేవలం వేతనాలపై దాడి కాదుగత రెండు దశాబ్దాలుగా నిర్మించిన గ్రామీణ అభివృద్ధి నిర్మాణానికే గండమని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యత నుంచి తప్పించుకునేలా రాష్ట్రాలపై ఆర్థిక భారం మోపడం, కఠిన బడ్జెట్ సీలింగ్ లు విధించడం ఫెడరలిజానికి విరుద్ధమని వారు అభిప్రాయ పడ్డారు దళితులు, ఆది వాసీలు, మహిళా కార్మికులు, గ్రామీణ పేదలపై ఇది నేరుగా దాడి చేస్తుందని పేర్కొనారు అంతే కాకుండా నిధులపై విధించిన అన్ని పరిమితులను వెంటనే ఉపసంహరించాలని పూర్తి స్థాయి, డిమాండ్ ఆధారిత ఉపాధి హామీని పున రుద్ధరించాలని, వేతనాల ఆలస్యాలకు పరిహారం సమయానికి చెల్లింపులు చేయాలని గ్రామీణ సంక్షోభ సమయంలో మరిన్ని పని దినాలు కల్పిస్తూ పథకాన్ని విస్తరించాలి వారు డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పై డిమాండ్ల సాధన కోసం ఐఎన్టియుసి ఆధ్వర్యంలో జనవరి 3న, ధర్నా చౌక్, ఇందిరా పార్క్ – హైదరాబాద్ వద్ద భారీ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు ప్రకటించారు.గ్రామీణ కార్మికుల హక్కుల పున రుద్ధరణ కోసం ప్రజలంతా ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఐఎన్టీయూసీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమ లో ఐఎల్ఓ గవర్నింగ్ బాడీ మెంబర్ ఐఎన్టియుసి జనరల్ సెక్రటరీ సత్యజిత్ రెడ్డి, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ యాదవ్, డెక్కన్ క్రానికల్ యూనియన్ నాయకులు జగన్మోహన్ రెడ్డి.ఫీల్డ్ అసిస్టెంట్ యూనియన్ నాయకులు రవి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# “ది లైఫ్: యథార్థ జీవన అవగాహన సారాంశం” పై ఉపన్యాసాన్ని నిర్వహించిన సీబీఐటీ



**హైదరాబాద్, (శుభోదయం న్యూస్):**

చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , హైదరాబాద్ “ది లైఫ్: యథార్థ జీవన అవగాహన సారాంశం” అనే అంశంపై 23 డిసెంబర్ 2025 న సీబీఐటీ అసెంబ్లీ హాల్‌లో స్ఫూర్తిదాయక నిపుణుల ఉపన్యాసాన్ని విజయవంతంగా నిర్వహించింది.ఈ కార్యక్రమాన్ని బోధనా మరియు బోధనేతర సిబ్బంది కోసం నిర్వహించగా, ఆత్మపరిశీలన, నైతిక ఆలోచన, జీవితం మరియు వృత్తిపరమైన బాధ్యతలపై సమగ్ర అవగాహనను పెంపొందించడం దీని ప్రధాన లక్ష్యంగా ఉంది.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీబీఐటీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు విలువల ఆధారిత విద్య ప్రాముఖ్యతను, వ్యక్తిగత మరియు వృత్తిపరమైన జీవితాల్లో ఆత్మపరిశీలన అవసరాన్ని వివరించారు. ఇటువంటి కార్యక్రమాలు సానుకూల పని సంస్కృతి అభివృద్ధికి మరియు సంస్థలో సమన్వయాన్ని బలోపేతం చేయడానికి దోహదపడతాయని ఆయన అన్నారు.ఈ నిపుణుల ఉపన్యాసాన్ని యాంత్రిక ఇంజనీరింగ్ ప్రొఫెసర్ మరియు సీబీఐటీ అకడమిక్స్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి. ప్రభాకర్ రెడ్డి అందించారు. ఆయన జీవితం “యథార్థంగా ఎలా ఉందో అలా” అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో వివరిస్తూ ఆలోచనల్లో స్పష్టత, చర్యల్లో సమతుల్యత, లక్ష్యోన్నత జీవనం వైపు అడుగులు వేయాలని పాల్గొన్నవారిని ప్రోత్సహించారు. తాత్విక ఆలోచనలను అకడమిక్ మరియు వ్యక్తిగత జీవితానికి అనుసంధానిస్తూ చేసిన ఆయన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది.ఈ కార్యక్రమానికి డా. ఎన్. వసంత గౌరి మరియు డా. జి. ఎన్. ఆర్. ప్రసాద్ సమన్వయకర్తలుగా వ్యవహరించారు. డా. ఎన్. వసంత గౌరి వక్తను పరిచయం చేయగా, డా. జి. ఎన్. ఆర్. ప్రసాద్ పాల్గొన్నవారికి కృతజ్ఞతలు తెలియజేశారు. సంభాషణాత్మకంగా నిర్వహించిన ఈ సత్రం ద్వారా పాల్గొన్నవారు విలువలు, బాధ్యతలు, కార్యాలయ సమన్వయం మరియు నిజమైన అవగాహన పాత్రపై లోతైన ఆలోచనకు అవకాశం పొందారు. అధ్యాపకులు మరియు సిబ్బంది చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని అర్థవంతంగా మలిచారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడటం ద్వారా, అకడమిక్ నాణ్యతతో పాటు సిబ్బంది వ్యక్తిగత మరియు వృత్తిపరమైన శ్రేయస్సును పెంపొందించడంలో సీబీఐటీ యొక్క నిరంతర కట్టుబాటును స్పష్టంగా ప్రతిబింబిస్తుంది.

## గెలవడం కాదు బాధ్యత పెరిగింది

**ప్రజలకు మంచి చేయాలి కానీ చెడు చేయొద్దు**
**మెదక్ జిల్లా బీసీ నాయకుడు నాలా చెరువు నరేందర్ గౌడ్**

**మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ మేజర్ గ్రామపంచాయతీ అయినా వెల్దుర్తి అవార్డు నెంబర్ గా గెలుపొంద సాకారం శ్రీనివాస్ గౌడ్ సన్మాన కార్యక్రమంలో నరేందర్ గౌడ్ మాట్లాడుతూ గెలుపు కాదు ప్రజలు మన మీ బాధ్యత ఉంచి ఉన్నారు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి వారి కష్టసుఖాల్లో పాల్గొన్నప్పుడు మన నిజమైన గెలుపుని ప్రతి ఒక్కరు బాధ్యతగా తమ విధులను నిర్వహించాలని ముందు ముందు ఇంకా ఎన్నో పదవులు చేయాలని మనం కష్టపడి పని చేసినప్పుడే పదవులు వెతుక్కుంటూ వస్తాయని ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆయన నరేందర్ గౌడ్ అన్నారు

## తొనిగండ్ల గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**




మెదక్ జిల్లా రామాయంపేట మండలం తొనిగండ్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామ ప్రజలకు ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.గ్రామస్తులకు ఉన్నటువంటి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకుని వారికి తగు సలహాలు సూచనలు అందించి,బిపి షుగర్ థైరాయిడ్ మోకాలు నొప్పులు ఒళ్ళు నొప్పులు తదితర వ్యాధిగ్రస్తులకు తగిన వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ వైద్య శిబిరంలో 400 మందికి పైబడి ప్రజలు వైద్య సేవలను వినియోగించుకున్నారు.ఈ ఉచిత మెగా వైద్య శిబిరమును వినియోగించుకున్న గ్రామస్తులు గొప్ప సేవ చేస్తున్నారు.మా గ్రామానికి వచ్చి ఉచితంగా తమకు వైద్య సేవలు అందించినందుకుగాను అయనకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు మరియు లీలా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎస్ఐ చర్చి క్రిస్మస్ వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబు

**రామాయంపేట(శుభోదయం న్యూస్):**



మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చి డిసెంబర్ 25న జరగనున్న క్రిస్మస్ పండుగ వేడుకలకు అంగరంగ వైభవంగా ముస్తాబయింది. రామాయంపేట ప్రాంతానికి ఒక తలమానికంగా నిలిచిన ఈ చర్చి 136 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది.అప్పటి మిషనరీల కృషితో దంగు,సున్నం ఉపయోగించి నిర్మించబడిన ఈ భవనం,ఇప్పటికీ చెక్కు చెదరకుండా గట్టిగా ఉండి అనేకులను ఆకర్షిస్తోంది.ప్రస్తుతం మెదక్ సిఎస్ఐ చర్చి వంద సంవత్సరాలు శతాబ్ది ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటోంది.దానికి ముందు రామాయంపేట పట్టణంలో కట్టుబడిన ఈ అతి పాత చర్చి దేవాలయం సౌందర్యం,శిల్పకళలతో ఇప్పటికీ మనోహరంగా ఉంది.చర్చి ప్రాంగణంలో నిరుపేదలకు ఉచిత ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు నిరుపేద విద్యార్థులకు మిషనరీ స్కూల్ చదువుకునే అవకాశం అందుబాటులో ఉండి ఈ సేవలు ప్రాంత ప్రజలకు ఎల్లప్పుడూ ఆదరణగా మారాయి.క్రిస్మస్ వేడుకల సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.స్థానిక క్రైస్తవులు విశ్వాసులు ఈ ఉత్సవాల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ :** కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంరోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆర్ అండ్ బి, పోలీస్, రవాణా, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో తరచుగా ఎక్కడెక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి, గత సమావేశంలో గుర్తించిన బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టారు, జిల్లాలో ఎన్ని బ్లాక్ స్పాట్స్ ఉన్నాయి, గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు ఏమిటని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ. జిల్లాలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్ లను గుర్తించి రోడ్డు ప్రమాదాలు, ప్రాణ నష్టం జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రమాద ప్రదేశాలలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రమాద అవకాశం ఉన్న స్థలాల్లో వాహనాల వేగ నియంత్రణకు చర్యలు చేపట్టాలన్నారు. తరచుగా ప్రమాదాలు జరుగుతున్న చోట్ల వాటికి గల కారణాలను విశ్లేషించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు.

